ప్రజాశక్తి

బుధవారం 27 డిసెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అడ్మిన్ బిల్డింగ్ ఎదుట బైఠాయించిన ఉక్కు కార్మిక సంఘాల నేతలు

భారీ ఆందోళనకు దిగిన కార్మికులు

ఉక్కు అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి

స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం జిందాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని, కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్‌ను ముట్టడించారు. దీనిలో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ఉక్కును ప్రైవేటుపరం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ రహదారులన్నింటినీ దిగ్బంధించారు.

(వార్త మెయిన్‌లో..)

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా

ప్రజాశక్తి - గాజువాక : పాడి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తోందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా అన్నారు. విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెయిరీ పూర్వ ఛైర్మన్ ఆడారి తులసీరావు విగ్రహాన్ని డెయిరీ వద్ద ఆయన ఆవిష్కరించారు. అనంతరం కృషి హాస్పిటల్ వద్ద కేన్సర్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశారు. విశాఖ డెయిరీ ఆడిటోరియంలో జరిగిన రైతుల సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ డెయిరీ యాజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు. మంచి వాతావరణం మధ్య పాలు సేకరించడంతోపాటు రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించడం వంటి పరిణామాలు తనకు నచ్చాయని తెలిపారు. పాడి పరిశ్రమ వల్ల రైతులు అనేక లాభాలు

మాట్లాడుతున్న మంత్రి పరుషోత్తం రూపాలా

పొందవచ్చని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ తులసీరావు క్రమశిక్షణగల వ్యక్తి అని తెలిపారు.

జనసేనలోకి వైసిపి ఎమ్మెల్సీ వంశీకృష్ణ ?

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అధికార పార్టీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పార్టీ మారతారంటూ రెండు రోజులుగా ప్రచారం సాగుతోంది. ఆయన ఈ నెల 27న మంగళగిరిలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్న వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నుంచి పోటీ చేయాలని అధిష్టానం కోరగా తనకు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ సీట్ కావాలని ఆయన కోరారని, ఆయన ప్రతిపాదనకు వైసిపి అధిష్టానం నో మిగతా 2లో..

కోవిడ్‌తో మహిళ మృతి ?

▶ వార్త మెయిన్‌లో..

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం

▶ వార్త 5లో..

కంచాల మోతతో దద్దరిల్లిన సమ్మె శిబిరాలు

▶ వార్త 8లో..

అనకాపల్లిలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'

అన్నిచోట్లా ఘనంగా ప్రారంభం

వార్త 3లో..

రైవాడ ఆయకట్టును దెబ్బతీసే..

పంప్డ్ స్టోరేజ్ పనులు నిలిపివేయాలి

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - అనకాపల్లి : జిల్లాలోని రైవాడ జలాశయానికి ప్రధాన నీటి వనరైన శారద నదిపై పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు (పిఎస్‌పి) ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైవాడ జలాశయానికి వచ్చే నీటి ప్రవాహాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. అనంతగిరి మండలం పెదకోట వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం అదానీకి అప్పజెప్పడం, మరోవైపు రైవాడకు నీరు వచ్చే శారద నదిపై పిఎస్‌పిని ఏర్పాటు చేయడమంటే ఆయకట్టును పూర్తిగా నాశనం చేయడమే అవుతుందన్నారు. రైవాడ జలాశయంపై ఆధారపడి బతుకులీడుస్తున్న ప్రజానీకం మనుగడ ప్రశ్నార్థకమౌతుందని తెలిపారు. రైవాడ జలాశయానికి ఎదురయ్యే ముప్పు గురించి సాక్షాత్తు రాష్ట్ర జలవనరుల శాఖే సవివరమైన నివేదికను సిద్ధం చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అదానీకి ప్రాజెక్టు అప్పజెప్పాలని చూస్తోందన్నారు. అందులో భాగంగానే దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ బలిపురం వద్ద మట్టి నమూనాలు సేకరిస్తున్నారని తెలిపారు. బలిపురం, మారికకొండ మధ్య శారద నది ఉందని, ఈ నది నీరు రైవాడ జలాశయానికి ప్రధాన నీటి వనరని తెలిపారు. ఈ నదిపై పిఎస్‌పి ఏర్పాటైతే 15,344 ఎకరాల రైవాడ ఆయకట్టు దెబ్బతింటుందన్నారు. ఈ నీటి వనరులను పవర్ ప్రాజెక్టులకు కేటాయిస్తే రైవాడ జలాశయం నిరుపయోగంగా మారుతుందన్నారు. ఆయకట్టు రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. విశాఖ నగర ప్రజలకు తాగునీరు సరఫరా చేసే అవకాశం భవిష్యత్తులో ఉండదన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎక్కడైనా చిన్న నిర్మాణ పనులు ప్రారంభిస్తే హడావుడి చేసి అడ్డుకొనే ప్రభుత్వ యంత్రాంగం యథేచ్ఛగా స్థానిక సంస్థల అనుమతుల్లేకుండా మైనింగ్, జియాలజీల ప్రమేయం లేకుండా కొల్‌కతాకు చెందిన సంస్థతో ఈ సర్వేలు చేస్తున్నా పట్టనట్టు వ్యవహరిస్తుండటం దారుణమన్నారు. ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి బూడి ముత్యాలనాయుడు తన నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

దేవరాపల్లిలో వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పంప్డ్ స్టోరేజ్ పనులు నిలిపివేయాలి

కనీసం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పిఎస్‌పి ఏర్పాటుకు సంబంధించిన మట్టి నమూనా పనులు నిలిపివేయాలని, పిఎస్‌పి ప్రాజెక్టును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభావిత ప్రాంతాల గిరిజనులు, ఆయకట్టు రైతులు, ప్రజలతో పోరాడి అడ్డుకుంటామని హెచ్చరించారు.

దేవరాపల్లి : చింతలపూడి పంచాయతీలోని బలిపురం సమీపం నుంచి వీలుపర్తి పంచాయతీ మారిక కొండ వరకు అదానీకి చెందిన పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు కోసం చేపడుతున్న పనులను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి.దొర తహశీల్దార్ ఎం.లక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. తాజా ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకుని నిలుపుదల చేయాలని, లేదంటే పతనం తప్పదని హెచ్చరించారు.

జనసేనలోకి వైసిపి ఎమ్మెల్సీ వంశీకృష్ణ ?

చెప్పిందని, దీంతో పార్టీ మారాలని ఆయన యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా శ్రీనివాస్ యాదవ్ పార్టీ మారుతున్నారన్న సమాచారం అందుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, పలువురు సీనియర్ నాయకులు ఆయన్ని బుజ్జగించే ప్రయత్నాలు ప్రారంభించారు.

విశాఖ కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, 15 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం విశాఖ కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని 36 గంటల పాటు ఆశాలు నిరవధిక ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. ఇప్పటికైనా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించి, అనవసరమైన యాప్స్ తొలగించాలని, సెలవులు, గ్రూప్ ఇన్సూరెన్స్, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వాలని కోరారు. వయో పరిమితి 62 ఏళ్లకు పెంచాలన్నారు. డిఎ, టిఎ ఇవ్వాలని, ప్రసూతి సెలవులు, ప్రభుత్వ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ మోహన్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

5 శాతం స్కానింగ్‌లు ఉచితంగా చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగర పరిధిలోని, అలాగే జిల్లాలోని ఇతర ప్రాంతాలలో ఉన్న ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలో 5 శాతం స్కానింగ్‌లను ఉచితంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన అధ్యక్షతన పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ జిల్లా స్థాయి మల్టీ మెంబర్ ఎప్రాప్రియేట్ అథారిటీ, ఏట్ జిల్లా స్థాయి సలహా కమిటీ సంయుక్త సమావేశం జరిగింది. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండండి

జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున

మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున వైద్యాధికారులను ఆదేశించారు. థర్డ్ వేవ్‌లో అమలు చేసిన నిబంధనలను తుచ తప్పక పాటించాలని, అప్పుడు వినియోగించిన పరికరాలను వినియోగంలోకి తీసుకొచ్చేలా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహించి వినియోగ తీరును పరిశీలించాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో వివిధ అంశాలపై మంగళవారం సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దానిలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 20 కేసులు నమోదయ్యాయని, కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ర్యాపిడ్ టెస్ట్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన మేరకు ఇండెంట్ పెట్టుకోవాలని తెలిపారు. కెజిహెచ్, ఛాతీ, శ్వాసకోశ వ్యాధుల ఆసుపత్రిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిస్థితి చేయిదాటకుండా చూసుకోవాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేశ్ కిశోర్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి శాఖాపరమైన పరీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ జిల్లాలో ఎపిపిఎస్‌సి ద్వారా నిర్వహించే కంప్యూటర్ ఆధారిత డిపార్టుమెంటల్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ ఆదేశించారు. పరీక్షలు సక్రమ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ ఛాంబర్‌లో పోలీస్, విద్యుత్, వైద్య, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ ఆధారిత పరీక్షలు అయినటువంటి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు ఈ నెల 27 నుంచి జనవరి 3 వరకు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్లకు శాఖాపరమైన పరీక్షలు జనవరి 4న జరుగనున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లాలో మొత్తం 4719 మంది ఉద్యోగులు శాఖాపరమైన పరీక్షలకు హాజరు కానున్నారని వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్, వాల్యూడ్ ఒరిజినల్ ఐడి ప్రూఫ్ కార్డు తప్పనిసరని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఐప్యాడ్, బ్లూటూత్ లేదా ఇంట్రాక్ట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. టాయిలెట్లు, విద్యుత్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను పరిశీలన చేసుకోవాలన్నారు. కంప్యూటర్ల పనితీరును ఒక సారి చెక్ చేసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఆబ్జెక్టివ్ మాదిరి పరీక్షలు ఉదయం 10 గంటలు నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం పరీక్ష 3 గంటల నుండి 5 గంటలు వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షా సమయానికి గంట ముందుగా హాజరు కావాలన్నారు. నిర్దేశిత పరీక్షా సమయానికి అర్ధగంట ముందుగా గేట్లును మూసివేస్తామన్నారు. సమావేశంలో జివిఎంసి, పోలీస్, మెడికల్, ఇపిడిసిఎల్, వివిధ కాలేజీల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గెలుపు గుర్రానికే దక్షిణం సీటు

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలో గెలుపు గుర్రానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీటు ఇస్తారని, ఆయన తప్పుడు నిర్ణయాలు తీసుకోరని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. ఆశీలుమెట్ట అశోక్ నగర్‌లోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ఆ గడపా చూశాను, ఈ గడపా చూశానని, చంద్రబాబుకి, మంచి నాయకత్వ లక్షణాలున్న జగనన్నకు సముద్రమంత తేడా ఉందన్నారు. దక్షిణంలో పెయిడ్ ఆర్టిస్టులు ఎన్ని పన్నాగాలు పన్నినా, జగనన్న నిర్ణయం మేరకు పనిచేస్తానని అన్నారు. జనసేనకు పార్టీ ఐడెంటిటీ లేదని, దానికోసం మాట్లాడి సమయం వృథా అని అన్నారు. ఐసియూలో ఉన్న ఆ పార్టీకి ఎప్పుడూ ఆక్సిజన్ పెట్టాలని ఎమ్మెల్యే గణేష్ కుమార్ ఎద్దేవా చేశారు. స్నేహితుల కోసం సలార్ సినిమా ఉంటే, పార్టీ స్నేహం కోసం జనసేన, టిడిపిలు ఉన్నాయన్న ట్రోలింగ్ నడుస్తోందన్నారు. ఆ పార్టీకి జెండా ఎజెండా లేవని, నెట్వర్క్ లేని పార్టీ తనపై మాట్లాడితే సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాను వైసిపిని వీడే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ పాల్గొన్నారు.

29న జూనియర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంబరాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖపట్నం 2.0 గ్రూప్ వార్షిక సంబరాలను ఈ నెల 29న సాగరనగర్‌లోని ఆరిఫ్ సీసైడ్ రిసార్ట్‌లో నిర్వహించనున్నట్టు 2.0 టేబుల్ కోచ్ ఎస్.రాజశేఖర్ తెలిపారు. మంగళవారం శాంతిపురంలో హౌస్ ఆఫ్ ఇందులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏన్యువల్ డిలైట్ పేరుతో జరిగే ఈ సంబరాలు దేశంలోనే అతి పెద్ద ఈవెంట్‌గా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా వార్షిక సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ గ్రూప్‌లో సభ్యులుగా ఉన్న వివిధ రంగాలకు చెందిన వ్యాపార, వాణిజ్య వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జేకాం చైర్మన్ బి.చైతన్య రాజీవ్ మాట్లాడుతూ ఈ ఏడాది జేకాం విశాఖపట్నం 2.0 గ్రూప్ లక్ష్యం అధిగమించి పురోగతి సాధించిందన్నారు. జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖ 2.0 ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలపై సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 2.0 టేబుల్ అభివృద్ధికి ఇతోధికంగా పాటుపడిన సభ్యులకు అవార్డులను ఈ కార్యక్రమంలో అందిస్తామని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ సంబరాలు అంబరాన్ని తాకుతాయని కల్చరల్ క్రియేటివ్ డైరెక్టర్ ఋషి పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బి చైతన్య రాజీవ్, వైస్ చైర్మన్ పి.అశోక్ కుమార్, సెక్రటరీ ఎస్.నవ్య, ట్రెజరర్ ఎమ్. హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, undersigned **SIVA PRASAD RAO BALIVADA** (Old Name) S/o.Manmadha Rao, R/o 53-41-49/7/38, Flat No 402, Jagaveer Vegi Gardens, Bhanu Nagar, HB Colony, Visakhapatnam, Andhra Pradesh - 530 022. Changing my name from **SIVA PRASAD RAO BALIVADA** (Old Name) to **SIVA PRASADA RAO BALIVADA** (New Name) Shall henceforth I am being called as **SIVA PRASADA RAO BALIVADA** (New Name) For all Purposes.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'

చంద్రంపాలెం పాఠశాలలో పోటీల ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి, కలెక్టర్ మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రారంభించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు కార్యక్రమాల్లో పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ పరిధి కైలాసపురంలోని డిఎల్‌బి మైదానంలో నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు ఆధ్వర్యాన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్‌కుమార్, ఎస్‌ఎ.రెహ్మాన్, వైసిపి నాయకులు చొక్కాకుల లక్ష్మీవెంకటరావు, బొడ్డేటి కాశీవిశ్వనాథ్, హెచ్ఐ ఫరూకి, పేడాడ రమణి కుమారి, భరణికాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : గోపాలపట్నం జడ్‌పి హైస్కూల్ గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యాన ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, వైసిపి నాయకులు జి.అప్పలస్వామినాయుడు, గేదెల మురళీకృష్ణ, శరగడం సురేష్, ఆళ్ల పైడిరాజు, బండారు శ్రీనివాసరావు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, కడిమి రామకృష్ణ, నీలాపు శ్రీనివాస్‌రెడ్డి, జివి రమణ పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా నేలతేరు కస్తూర్బా గాంధీ స్కూలు విద్యార్థినిలు, గుడిలోవ విజ్ఞాన విహార్ విద్యార్థులు నత్య ప్రదర్శన, లొడగలవానిపాలెం గ్రామస్తులు కోలాటం ప్రదర్శించారు. అనంతరం ఆటల్లో మంచి ప్రతిభ చూపుతున్న ఆనందపురం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని బి.శైలజకు ఎమ్మెల్యే రూ.10 వేలు, శొంఠ్యాం గ్రామానికి చెందిన చుక్క కన్నయ్య కుమారుడు చుక్క సాయికి రూ.5,000ను ప్రోత్సాహంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.లవరాజు, వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యనారాయణ, ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

డిఎల్‌బి మైదానంలో టాస్ వేస్తున్న మేయర్ గొలగాని

తగరపువలస : చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో "ఆడుదాం ఆంధ్రా" పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ బొడ్డేపల్లి రాము, ఎండిఒ డాక్టర్ జానకి, ఎంఇఒలు ఎం.శివరాణి, జయప్రద, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, వైసిపి నాయకులు కొప్పల రమేష్ , అక్కరమాని చినబాబు తదితరులు పాల్గొన్నారు.

పిఎం పాలెం : చంద్రంపాలెం జిల్లా పరిషత్ పాఠశాల వేదికగా 'ఆడుదాం ఆంధ్రా'ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఖోఖో, కబడ్డి, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 1.34 లక్షల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, నాయకులు పిల్ల సుజాత, సత్యనారాయణ, చినగదిలి తహశీల్దార్ సనపల రమణయ్య, జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, ప్రధానోపాధ్యయులు ఎం రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : వెల్ఫేర్ కళాశాలలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలన్నారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయి వరకు ఎదగాలనేదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎమ్.నాగమణి, జెడ్‌పిటిసి సభ్యులు దేవి పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభంలోని గోస్తనీ విద్యా పీట్ పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమేనని చెప్పారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.

ఎంఇఒలపై ఆగ్రహం

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో కాకుండా ప్రయివేటు పాఠశాలలో ఏర్పాటుచేయడంపైనా, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ వాటికి తీసుకురాకపోవడంపై ఎంఇఒలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు.

నర్సీపట్నం టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పెదబొడ్డేపల్లి ఏపిఆర్ స్ పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మంగళవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ వంటి ఐదు రకాల ఆటల పోటీలును . గ్రామ సచివాలయ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ , జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ ఛైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, ఎంపిపి సుర్ల రాజేశ్వరి, ఆర్‌డిఒ హెచ్‌వి.జయరాం, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎంపిడిఒ జయమాధవి, తహశీల్దార్ అన్నాజీరావు, టౌన్ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, నర్సీపట్నంముస్లిం సంచార జాతుల డైరెక్టర్ చోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శారదా, లలిత, భేతిరెడ్డి విజయ్ పాల్గొన్నారు.

నక్కపల్లి : యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను చేపట్టినట్లు ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు శీరం నరసింహమూర్తి, అల్లు రమణ పాల్గొన్నారు . నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకష్ణ,ఎంపీపీ రత్నం, రాజయ్యపేటలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ క్రీడా పోటీలు ప్రారంభించారు. ఇఒపిఆర్‌డి సత్యనారాయణ, ఎంఇఒనరేష్ పాల్గొన్నారు

రావికమతం : మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపిపి పైలా రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహలక్ష్మి నాయుడు, వైస్ ఎంపీపీ రమణ, తోటకూరపాలెం మాజీ సర్పంచ్ బాపు నాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు గంట ఈశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్, తాసిల్దారు ఎస్‌ఎ మహేశ్వరావు ,ఎంపీడీవో వెంకన్న బాబు, వెలుగు ఏపిఎం తిలక్ పాల్గొన్నారు .

చీడికాడ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడదాం ఆంధ్ర పోటీలను ఎంపీపీ కురచా జయమ్మ ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి బి మహేశ్వర్, ఎంపిడిఒ జయప్రకాశరావు, తహసిల్దార్ బి.వి రాణి, ఈఓపిఆర్డి కామేశ్వరరావు, ఎంఒఓలు బొంజు బాబు, బి వి రమణ, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, హౌసింగ్ ఎఇ సూరిబాబు పాల్గొన్నారు.

కోటవురట్ల : మండలం కేంద్రంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జెడ్‌పిటిసి ఉమాదేవి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ మండల వాసులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాధరావు, ఎంఇఒ రామారావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కొత్తకోట: కొత్తకోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను సర్పంచ్ కోన లోవరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పందల దేవ, వైసిపి నేతలు శీలం శంకరరావు, గుమ్మడి దొరబాబు, మాజీ ఉప సర్పంచ్ కె.గున్నాజి, ఎంపిటిసి పూడి దేవ, కుంచా శంకర్,,బేత పాండు, భీమరాతి వెంకట్, కొసిరెడ్డి శివాజీ, పూడి నాగరాజు, నిరంజన్ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: రేపు పోలవరం కొత్త రేవు పోలవరంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను మల్లె లోవరాజు, చోడిపల్లి అనురాధ గోవిందు, గుడివాడ గ్రామంలో సర్పంచ్ ధూళి శ్రీనుబాబు, పెద్దఉప్పలం సర్పంచ్ రమణ, కొరుప్రోలు గ్రామంలో చేకూరి శ్రీరామచంద్రరాజు ప్రారంభించారు. కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోగాంధీ విగ్రహానికి గ్రామసర్పంచ్ కర్రి సూరివేణి, సరస్వతి విగ్రహానికి పిఎసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు పూలమాల వేశారు. అనంతరం వాలీబాల్,బ్యాడ్మింటన్ ఆటల పోటీలకు ప్రారంభించారు. హెచ్‌ఎం సత్యన్నారాయణ, కార్యదర్శి రామలక్ష్మి పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను జెడ్‌పిటిసి సుర్ల గిరిబాబు ప్రారంభించారు. సర్పంచ్ కాపరపు చినబ్బాయి, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాడుగుల: స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి ఎం.పోలి నాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో మాడుగుల తాసిల్దార్ పివి రత్నం, ఎంపీపీ రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ నాయుడు తదితరులు పాల్గొని క్రీడలను ప్రారంభించి పాల్గొన్నారు.

అనకాపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా యువతను క్రీడలలో ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న ఆశయంతోనే దీనిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని తుమ్మపాల గ్రామంలో కూడా ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించగా, అక్కిరెడ్డిపాలెం, మారేడుపూడి, గోపాలపురం గ్రామాల్లోనూ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, కలెక్టర్ రవి పటాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి, ఆర్డీవో చిన్నికృష్ణ, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, డిఎస్‌డిఓ వేణుగోపాలరావు, ఏపీఐడబ్ల్యూఏ ఛైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ఎంపిపి గొర్లి సూరిబాబు, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ విష్ణుమూర్తి, కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని బయ్యవరంలో ఆటల పోటీలను అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు,ఉగ్గనిపాలెంలో ఎంపిపి కలగ లక్ష్మి గున్నయ్య నాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎన్ రమేష్ పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ఎంఎల్‌ఏ కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. వైసిపి నాయకులు చొక్కాకుల వెంకటరావు, కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామసుందర్, తహసిల్దార్ బి తిరుమలబాబు, వైస్ ఎంపీపీ బైన కుమారి ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ గాడి అప్పారావు, ఉ పా ధ్యా య ు ల ు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్‌కుమార్

దేవరాపల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి బూడి ముత్యాలనాయుడు

పరవాడ : పరవాడ ఎపిఐఐసి గ్రౌండ్‌లో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా ఆటల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైసిపి నాయకులు కోన రామారావు, వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీఓ హేమ సుందరరావు, తహసీల్దార్ కనకరావు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం లోపూడి సచివాలయ పరిధి ఎల్‌బిపి.అగ్రహారం, బంగారుమెట్ట, లోపూడి పంచాయతీ క్రీడాకారులు వాలీబాల్, షటిల్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంను డిపిఒ శిరీష రాణి, ఎంపీడీఓ సువర్ణ రాజు, ఇఒపిఆర్‌డి విజయ లక్ష్మి, వైసీపీ నాయకులు తామరాన వెంకటరమణ, సిరిగిశెట్టి నానాజీ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలను ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జడ్పిటిసి ఈర్లే అనురాధ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాదు, వైసిపి నాయకులు, అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం సచివాలయం పరిధిలో క్రికెట్ పోటీలను స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్య కుమారి, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, వైసిపి నాయకులు కర్రి బాబు, బోకం రామానాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, సర్పంచ్ డి ప్రసాదరావు, అధికారులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : విద్యార్థులు క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వైసిపి నాయకులు కిలపర్తి భాస్కరరావు, బూరె బాబురావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల ప్రత్యేక అధికారి రవీంద్రబాబు, ఎంఇఒలు పడాల్ దాస్, ఉషారాణి, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, ఈవోపిఆర్‌డి సంతోష్ నళిని పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

అధునాతనంగా థీమ్ పార్కుల అభివృద్ధి

జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ

పార్కుల్లో పనులను పరిశీలిస్తూ పలు సూచనలిస్తున్న కమిషనర్ సాయికాంత్‌వర్మ

ప్రజాశక్తి- పిఎం పాలెం : అధునాతనమైన సౌకర్యాలతో థీమ్ పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకొస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ తెలిపారు. జివిఎంసి 6, 8 వార్డుల పరిధి పిఎం పాలెం షిప్ యార్డ్ లే-అవుట్ లోని యోగా థీమ్ పార్క్, బక్కన్న పాలెం లచ్చిరాజు లే-అవుట్‌లోని స్పోర్ట్స్ థీమ్ పార్క్, ఎమ్మెస్సార్ లే-అవుట్ లోని ల్యాండ్ స్కేప్ థీమ్ పార్క్, వైఎల్‌పి లే-అవుట్ ఫామ్ గార్డెన్ పార్కులతో పాటు కొమ్మాది జంక్షన్, "లా" కాలేజ్ బస్టాపు జంక్షన్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా థీమ్ పార్కులో పచ్చదనంతో కూడిన అందమైన మొక్కలను ఏర్పాటుచేయాలని, ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణ, ప్రధాన గేటు ఏర్పాటుచేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావును, పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజును ఆదేశించారు. స్పోర్ట్స్ థీమ్ పార్కులోని వాలీబాల్, షటిల్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ మల్టీప్లై గ్రౌండ్ పరిశీలించి గ్రీనరీ కోసం ఆకర్షణమైన మొక్కలను 15 రోజుల్లో నాటాలని డిడిహెచ్‌ను ఆదేశించారు. వైఎల్‌పి థీమ్ పార్కులో కెనోపి చెట్లతోపాటు 75 శాతం పార్కు పచ్చదనం నిండి ఉండేలా, అలాగే వైఎల్‌పి పార్కు అభివృద్ధి కోసం నివాసిత సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా పార్కులను అభివృద్ధిపరిచి, త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కొమ్మాది జంక్షన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. లా కాలేజీ జంక్షన్ వద్ద ఉన్న బస్ స్టాప్ రోడ్డు మధ్యలో ఉన్నందున ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున "వి" కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా విశాలమైన స్థలాన్ని సూచించి, మార్పు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మిని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఎఎంఒహెచ్ కిషోర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు వంశీ, సహాయక ఇంజినీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ భాస్కరరెడ్డి

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్‌డిఒ సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఓటరు జాబితాకు సంబంధించి పలు అంశాలపై మంగళవారం సాయంత్రం చర్చించారు. నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్‌డిఒ ఎస్.భాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహశీల్దార్ సిహెచ్.వి.రమేష్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ భాస్కరరావు, వివిధ పార్టీల నాయకులు అల్లిపిల్లి నరసింగరావు (వైసిపి), డిఎవి.రాజు (టిడిపి), గంటా నూకరాజు (టిడిపి), సునీత (బిజెపి), కిరణ్‌కుమార్ (జనసేన), బిఎస్‌పి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియాకు గీతం విద్యార్థిని ఎంపిక

కెపి.అష్నా అజీజ్

ప్రజాశక్తి - మధురవాడ : భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖేలో ఇండియా క్రీడా పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరుపున గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థిని కెపి.అష్నా అజీజ్ ఎంపికయ్యారు. గీతం సివిల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థిని అష్నా అజీజ్ కిక్ బాక్సింగ్ మహిళ విభాగంలో 31 కేటగిరి క్రీడాకారిణిగా జాతీయ పోటీలలో పాల్గొనే అర్హత సాధించారు. కేరళకు చెందిన కెపి.అష్నా అజీజ్ నగరానికి చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ జె.రాజేష్, పి.శివసాగర్ పర్యవేక్షణలో శిక్షణ పొందారు. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించారు.

పేద విద్యార్థినికి ఫాబ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి -భీమునిపట్నం : చిట్టివలస జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థిని వి.మేఘనకు ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు మంగళవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఇందుకు గాను సంస్థ ప్రతినిధులకు విద్యార్థిని, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు కాళ్ళ సన్నీ, ఎం సూర్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బలరామునిగా అప్పన్న స్వామి దర్శనం

ప్రజాశక్తి-సింహాచలం : రావితోత్సవాల్లో భాగంగా మంగళవారం సింహాద్రి అప్పన్నస్వామి బలరాముని అవతారంలో దర్శనమిచ్చారు. మంగళవారం రాత్రి జరిగిన తిరువీధి ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తిరివీధిలో స్వామి ముందు భక్తులు కోలాటం ఆడారు.

అప్పన్నను దర్శించిన ఢిల్లీ హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి- సింహాచలం : ఢిల్లీ హైకోర్టు జడ్జి సుధీర్ కుమార్‌జైన్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

ఓటర్లలో చైతన్యానికి జనసేన బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-పెందుర్తి : ఓటర్లను చైతన్య పరిచేందుకు జనసేన ఆధ్వర్యాన ఎస్ఆర్.పురం నుంచి అక్కిరెడ్డిపాలెం వరకు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పెందుర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పంచకర్ల రమేష్‌బాబు మీడియాతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

27 నుంచి అవంతిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు "ఇన్నోవేషన్ ఇన్ మిషన్ లెర్నింగ్ పెడ గాగి" అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం కళాశాలలో విడుదల చేశారు. ముఖ్య అతిథిగా విజయనగరం జెఎన్‌టియు అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రాజేశ్వరరావు, అతిథులుగా గౌహతి, సిఎస్ఐఐటి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయసారథి, అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.రోహిణి, విజయనగరం జెఎన్‌టియు హెచ్ఒడి ప్రొఫెసర్ డాక్టర్ బి.తిరుమలరావు పాల్గొంటారని తెలిపారు.

94వ వార్డు జనసేన అధ్యక్షులుగా పార్వతి

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 94వ వార్డు జనసేన అధ్యక్షునిగా వేపగుంట అప్పలనరసింహ కాలనీకి చెందిన పిన్నింటి పార్వతి నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు టి.శివశంకర్, పంచకర్ల రమేష్‌బాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింత కృషిచేస్తానన్నారు. ప్రతి జనసేన కార్యకర్తా ఒక సైనికునిలా పనిచేయాలని కోరారు.

రెడ్డిపల్లిలో గడపగడపకు...

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రెడ్డిపల్లి రామాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో రెడ్డిపల్లి గ్రామంలో రూ.48 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు వెచ్చించినట్లు తెలిపారు. మండలంలోని అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్డుకు, పాండ్రంగి బ్రిడ్జికి, రేవిడి నుంచి అయినాడ రోడ్డు అభివృద్ధికి అన్ని ఏర్పాట్లూ చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు కె.లక్ష్మణరావు, వైస్ ఎంపిపి రాజేశ్వరి, నాయకులు ఆదిబాబు, గురునాయుడు, అప్పలనాయుడు, బంగారు అప్పుడు, తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి వర్ధంతి

శాంతినగర్‌లో వంగవీటి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జియ్యాని శ్రీధర్

ప్రజాశక్తి- యంత్రాంగం

సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధి పైడితల్లమ్మ గుడి ప్రాంగణంలో ఉన్న వంగవీటి రంగా విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని కాపు సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. వంగవీటి రంగా విగ్రహానికి భీమిలి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పంచకర్ల సందీప్ పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంగవీటి రంగా ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. టిడిపి నాయకులు సతివాడ శంకరరావు మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల ప్రజలందరి హృదయాల్లో వంగవీటి రచెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మజ్జి సూరిబాబు, జనసేన, టిడిపి, కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

వేపగుంట : జివిఎంసి 52వ వార్డు పరిధి శాంతినగర్‌లోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో వంగవీటి రంగా చిత్రపటానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాజకీయాల్లో ముందుకు వెళ్లాలంటే వంగవీటి రంగాను ఆదర్శంగా తీసుకోవాలని శ్రీధర్ పేర్కొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో మంగళవారం స్థానిక కాపు యూత్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతిని నిర్వహించారు. వంగవీటి విగ్రహానికి టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బత్తుల తాతయ్య బాబు, జడ్పిటిసి దొండా రాంబాబు, వైసిపి టౌన్ అధ్యక్షుడు దొండా నారాయణ మూర్తి, యూత్ లీడర్ దొండా గిరిబాబు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాపు యూత్ సభ్యులు అప్పలరాజుపురం వృద్ధాశ్రమంలో పేదలకు అన్నదానం చేశారు.

నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నంలో రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం వంగవీటి మోహన రంగా వర్ధంతిని నిర్వహించారు. 8వ వార్డు రామారావుపేటలోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, జనసేన పార్టీ నాయకులు పంచార హరినాథ్, రాధా రంగ మిత్ర మండలి అధ్యక్షులు ముత్యాల రమేష్, ముత్యాల మోహన్, పరవాడ మోహన్, మారిశెట్టి రాజా పాల్గొన్నారు.

చీడికాడ : మండలం అప్పలరాజుపురం గ్రామంలో లలితాదేవి వృద్ధాశ్రమంలో మంగళవారం వంగవీటి రంగా వర్ధంతిని నిర్వహించారు బుచ్చయ్యపేట మండలం వడ్డాదికి చెందిన వంగవీటి రాధా అభిమాన సంఘం ఆధ్వర్యంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వృద్ధులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం

తొలిరోజు భారీ ర్యాలీలు, ఆందోళనలు

విశాఖలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్

హామీల అమలు కోసం మున్సిపల్ కార్మికులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ నుంచి డిఆర్ఎం ఆఫీస్, దొండపర్తి, ఎల్ఐసి బిల్డింగ్, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సభ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, అంతవరకూ సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ఇచ్చిన వాగ్ధానం అమలు చేయకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కష్టపడే కార్మికులకు జీతాలు పెంచకపోవడం దారుణమన్నారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరికూటి రాజు, గౌరవాధ్యక్షులు పెతకంశెట్టి వెంకటరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం వంటి డిమాండ్లు ఈనాటివి కాదని తెలిపారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం వీటిపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. సమ్మెను విచ్చిన్నం చేయడం కోసం పోటీ కార్మికులను తెచ్చి పని చేయించడానికి పూనుకున్నట్లయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జివిఎంసి రాతపూర్వకంగా ఇచ్చిన స్థానిక డిమాండ్లను సైతం పరిష్కరించకుండా మేయర్, వైసిపి పాలకవర్గం తాత్సారం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎంవి.ప్రసాదరావు, వి.కృష్ణారావు, గొలగాని అప్పారావు, డి.ఆదినారాయణ, జెఆర్.నాయుడు, కె.కుమారి, గణేష్, ఆర్.శ్రీను, ఈశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : జివిఎంసి పారిశుధ్య కార్మికులు, నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ల డిమాండ్లను పరిష్కరించాలని భీమిలిలోని మస్తర్ పాయింట్ వద్ద మంగళవారం సమ్మె ప్రారంభమైంది. ఈ సందర్భంగా జివిఎంసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) భీమిలి జోన్ గౌరవాధ్యక్షులు ఆర్ఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ, 8 కేటగిరీలకు సంబంధించి వేతనాలు పెంచుతామని నాలుగేళ్లుగా హామీలతోనే సరిపెట్టేశారని విమర్శించారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య విభాగం కార్మికులు రాజు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలపై మంగళవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఇందులో భాగంగా జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం, పర్మినెంట్, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 జీతం తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్, నాయకులు బొమ్మల రాము, నిమ్మకాయల అజయ్, మంగళగిరి సంతోష్, శింగంపల్లి నూకరాజు, అమ్మాజీ, శివకుమార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నంలో...

అనకాపల్లిలో...

మున్సిపల్ కార్మికుల ర్యాలీలో మాట్లాడుతున్న లోకనాథం

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.. మంగళవారం నుంచి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా నర్సీపట్నం శ్రీకన్య కూడలి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో వారు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తానని,వారి సమస్యలను పరిష్కరిస్తానని సిఎం జగన్ పాదయాత్రలను ఇచ్చిన హామీని అటకెక్కించడం దారుణమన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన పలువురు మున్సిపల్ పారిశుధ్య కార్మికులను తొలగించడం దుర్మార్గమన్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులక వేతనం చెల్లింపులో వివక్ష తగదని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగం రెగ్యులరైజేషన్, ఇతర సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేయకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, మున్సిపల్ కార్మిక సంఘం ప్రెసిడెంట్ బొర్రా శ్రీనువాసరావు, కుపరాల రాజు, దేముడు, కుమార్ పాల్గొన్నారు.

హుండీ లెక్కిస్తున్న దృశ్యం

భోగ లింగేశ్వర ఆలయం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం శ్రీభోగలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కార్తీక మాస నెలరోజులకు మంగళవారం హుండీలు లెక్కించారు. నగదు రూపేనా రూ.65,424 వచ్చినట్లుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కీర్తి ఆదినారాయణ, ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఆదినారాయణ మాట్లాడుతూ గతంలో ఏ కార్తీక మాసంలో రాని విధంగా ఈ ఏడాది కార్తీక మాసంలో హుండీ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో 7 నెలలకు 64,574 రాగా ఇప్పుడు ఒక్క కార్తీక మాస నెలరోజులకే రూ.65,424 రావటం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ముఖ్యంగా అరబ్ దేశానికి సంబంధించిన కరెన్సీ అనకాపల్లి భోగలింగేశ్వర దేవస్థాన హుండీలో వేయడం విశేషమన్నారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

విశాఖ రేంజ్ డిఐజి పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి : నేరాలను అరికట్టటలో గ్రామ/వార్డు సచివాలయ మహిళ పోలీసుల పాత్ర కీలకమని విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణతో కలిసి అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలోని అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని డిఐజి తెలుసుకున్నారు. ముందుగా డీఐజీ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను, ఎస్.హెచ్.ఓ, రైటర్, కంప్యూటర్ గదులను, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని పరిశీలించారు. కేసు ప్రాపర్టీ సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలన్నారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయ మహిళ పోలీసుల సహాయంతో బాల్యవివాహాలను అరికట్టాలని, తెలిపారు. అనంతరం అనకాపల్లి సబ్ డివిజన్ కార్యాలయా రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వార్షిక తనిఖీల్లో అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి వి.సుబ్బరాజు, ట్రైని డిఎస్పి భవ్య, అనకాపల్లి రూరల్ సర్కిల్ సీఐ రవికుమార్, అనకాపల్లి ట్రాఫిక్ సిఐ శ్రీను, అనకాపల్లి రూరల్ ఎస్సై సిహెచ్.నర్సింగరావు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన అప్పారావు

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి యువజన విభాగం అనకాపల్లి పట్టణ అధ్యక్షునిగా నియమితులైన ఉగ్గిన నూక అప్పారావు సత్యనారాయణ మంగళవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పారావును మంత్రి అభినందిస్తూ రానున్న ఎన్నికల్లో సైనికుల పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల భారీ ర్యాలీ, మానవహారం

అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో భారీ మానవహారం చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల 7వ రోజు సమ్మెలో భాగంగా మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సిఐటియు కార్యాలయం నుంచి నెహ్రూ చౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం నెహ్రూ చౌక్ జంక్షన్‌లో మానవహారం చేపట్టారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెద్దపెట్టున నినదించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేఏసీ నాయకులు పూడి వెంకటరావు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంతోనే తాము సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ఏడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మంది ఉద్యోగుల కుటుంబాలు సమ్మె చేస్తున్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోవడం అన్యాయమన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ నాయకులు బి.అచ్యుత కృష్ణ, జి.నాగేశ్వరరావు, టి.కృష్ణ, టి.సతీష్, సిహెచ్.రామచంద్ర, నూకేశ్వరరావు, వరప్రసాద్, వరలక్ష్మి, సిఐటియు నాయకులు వివి.శ్రీనివాసరావు నాయకత్వం వహించారు.

ఎంపీకి వినతి

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు బివి.సత్యవతికి సమగ్ర శిక్ష ఉద్యోగులు జెఏసి నాయకులు కలిసి వినతిపత్రం అందించారు.ఈ డిమాండ్లను ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. అలాగే ఇటీవల ధర్నా శిబిరంలో హఠాత్తుగా కుప్పకూలిన సమగ్ర శిక్ష ఉద్యోగి వాసుదేవ్‌కు పూర్తి వైద్య సహాయకారాన్ని అందించి పూర్తి బాధ్యత తీసుకుంటామని ఎంపీ సత్యవతి హామీ ఇచ్చారు.

విశాఖ కలెక్టరేట్ : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా ఖాళీ కంచాలను మోగిస్తూ నినాదాలు చేశారు. అనంతరం అక్కడ నుంచి సెంట్రల్ పార్కు చుట్టూ ర్యాలీ చేపట్టి భిక్షాటన నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వి.పుండరీకాక్ష, కార్యదర్శి చైతన్య పాల్గొన్నారు.

ఖాళీ కంచాలను మోగిస్తు నిరసన తెలుపుతున్న దృశ్యం

మహా చండీయాగం నిర్వహించిన ఎంవిఆర్

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) పట్టణంలోని నర్సింగరావుపేట పరిధిలో ఉన్న తన గృహమునందు మంగళవారం మహా చండీయాగం కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. ప్రముఖ చతుర్వేద వేద పండితులు ఈ కార్యక్రమం జరిపించారు. ఎంవి ఆర్ అర్ధాంగి సూర్య కుమారి, చిన్న కుమారుడు సంజు బాబు, పెద్ద కోడలితో ఎంవిఆర్ ఈ కార్యక్రమం నిర్వహించారు. హోమం అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలను ముత్యాల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందించారు.ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఎంవిఆర్‌ను అతని పరివారాన్ని అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ బంధుమిత్రులు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చండీయాగం చేస్తున్న ఎంవిఆర్ కుటుంబ సభ్యులు

28న విఆర్ఎల సమస్యలపై నిరసన

ప్రజాశక్తి-పరవాడ : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై ఈనెల 28వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అనకాపల్లి జిల్లా వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు పరవాడ తహసీల్దార్ పి కనకారావుకు విఆర్ఎలు వినతిపత్రం పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం కోశాధికారి ఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వీఆర్ఏ నుండి వీఆర్వోలుగా, అటెండర్లు, వాచ్‌మెన్, డ్రైవర్స్ ప్రమోషన్స్ కల్పించాలని, నామినిగా పనిచేస్తున్న వీఆర్ఏలను వీఆర్ఏలుగా రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన డిఎ రూ.500 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, వీఆర్ఏల సంఘం అధ్యక్షులు టి.సన్యాసిరావు, కార్యదర్శి ఆర్‌విఎన్ శంకర్రావు, కటారి రాము, పొట్ల పైడ్రాజు, మహాలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

'నిస్సి మినిస్ట్రీస్' కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి : నిస్సి మినిస్ట్రీస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎస్ఐ డి.నాగేంద్ర మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం అల్లు సత్యమూర్తికి మొదటి క్యాలెండర్ అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ డాక్టర్ టైటస్ గొర్లె ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట అచ్చిబాబు, రాజు ప్రకాష్, ఉదయ్ , తేజ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

కాజ్‌వేపై రాకపోకలు ప్రారంభం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట వద్ద ఏర్పాటు చేసిన కాజ్‌వేపై నుండి రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ తాచేరు వంతెన వారం రోజుల కిందట క్రుంగిపోవటం వలన వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో క్రుంగిపోయిన వంతెన పక్కన చేపట్టిన కాజ్‌వే నిర్మాణ పనులు మంగళవారంతో పూర్తయినట్లు జడ్పిటిసి దొండ రాంబాబు తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని రాత్రింబవళ్లు ఆర్ అండ్ బి అధికారులు కష్టపడి పూర్తి చేసి ప్రయాణికులకు అందించారని తెలిపారు. విజయరామరాజు పేట డైవర్షన్ మీదుగా మోటార్ బైక్‌లు, ఆటోలు ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయకుమార్, స్టేట్ డైరెక్టర్ చిత్రాడ జగదీశ్, ఎంపిటీసీ బాలకృష్ణ, సిహెచ్.పాలెం సర్పంచ్ రాయుడు, కెపి.అగ్రహారం సర్పంచ్ జి శ్రీనివాసరావు, కృష్ణ, కుర్మా నాగేశ్వరావు పాల్గొన్నారు.

వడ్డాది వంతెనపై రద్దీ

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : వడ్డాది వంతెనపై వాహనాల నియంత్రణ లేకపోవడంతో విపరీతమైన రద్దీ ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా వేసిన డైవర్షన్ రోడ్డు, పాత వంతెన కొద్ది రోజుల క్రితం కురిసిన తుఫాన్ వర్షాలకు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. కొత్తగా నిర్మాణం చేసిన డైవర్షన్ రోడ్డు మరమ్మతులు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. పాత వంతెనపై నుండి బైకులు, కార్లు, ఆటోలు రాకపోకలు సాగించడానికి అనుగుణంగా రాళ్లు కొట్టుకుపోయిన చోట అధికారులు మరమ్మతులు చేయించారు. కొద్ది రోజులుగా చిన్న, చిన్న వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే వాహనాల నియంత్రణకు అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో ఇరువైపుల నుండి వాహనదారులు ఒక్కసారిగా రావడంతో వంతెనపై వందలాది వాహనాలు నిలిచిపోతున్నాయి. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వాహనాల రద్దీతో నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

రక్తహీనతను పూర్తిగా తగ్గించాలి : కలెక్టర్

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో బాలలు, గర్భిణులలో గమనించిన రక్తహీనతను పూర్తిగా తగ్గించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం, తగిన మందులు వాడటం మూలంగా చాలాచోట్ల ప్రగతి కనిపించిందన్నారు. రక్తహీనతకు గల కారణాలు, ఆయా ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులు, అవగాహన మొదలైనవన్నీ క్రోడీకరించి ప్రణాళికాయుతంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. రక్తహీనతతో ఉన్న గర్భిణులు, బాలికలు, చిన్నపిల్లలపై చేపట్టిన చర్యలు ఎంతవరకు ఫలవంతమైనవో గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ.హేమంత్ సిపిఓ జి.రామారావు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి డీఈవో వెంకట లక్ష్మమ్మ, డాక్టర్లు ఎంఈఓలు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వక.. వైద్యానికి డబ్బుల్లేక

జివిఎంసి కార్మికురాలి మృతి

మృతదేహంతో జోనల్ కార్యాలయం ముందు ధర్నా

అంతిమ యాత్ర వాహనంపై మృతదేహాన్ని ఉంచి జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం, పార్వతి మృతదేహం

ప్రజాశక్తి-అనకాపల్లి

జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయ పరిధిలో పనిచేసిన దొమ్మేసి పార్వతికి రావాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో వైద్యానికి డబ్బుల్లేక, సరైన వైద్యం అందకపోవడంతో తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... పార్వంతి 1994లో టైం స్కేల్ వర్కర్‌గా అనకాపల్లి మున్సిపాలిటీలో చేరారు. అనంతరం ఆమెకి ప్రమోషన్ ఇచ్చి 2018 వరకు జీతం చెల్లించారు. 2018లో అనకాపల్లి మున్సిపాలిటీని విశాఖ జీవీఎంసీలో విలీనం చేసిన సందర్భంగా ఐదు సంవత్సరాల పర్మినెంట్ చేసిన జీతం నిలుపుదల చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు ఇవ్వలేదు. దీంతో గత 5 సంవత్సరాలుగా ఆమెకి ఎటువంటి ఆదాయం లేదు. దీనితో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, మానసిక క్షోభకు గురైన ఆమెకు వైద్యం చేయించుకునేందుకు డబ్బులు కూడా లేవు. ఈ నేపథ్యంలో సరైన వైద్యం అందక తీవ్ర అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందారు. దీనిపై జీవీఎంసీ అధికారులు సరైన సమాధానం చెప్పాలని, లేకుంటే జీవీఎంసీ కార్యాలయం వద్ద పార్వతి మతదేహంతో ఆందోళన చేస్తామని జీవీఎంసీ వర్కర్స్ యూనియన్ నాయకులు జీవీఎంసీ జోనల్ కమిషనర్‌కి తెలియజేశారు. అయినా స్పందించకపోవడంతో పార్వతి మృతదేహంతో జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. దీనితో పోలీసులు, జీవిఎంసి అదికారులు స్పందించి, పార్వతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ప్రభుత్వం నుంచి రావలసిన బెనిఫిట్ అన్ని ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు మాట్లాడుతూ దొమ్మేసి పార్వతి మృతి ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వల్ల జరిగిందన్నారు. దీనికి పూర్తి బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే అన్నారు. ఇది ప్రభుత్వ హత్యగా పరిగణిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఆ కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభ గుర్తింపు

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి

విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల ప్రతిభను తెలిపేందుకు, వెలికి తీసేందుకు వేదికగా పని చేస్తుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఎంపీ డాక్టర్ బివి.సత్యవతితో కలిసి మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక వైజ్ఞాన రంగాలలో అవగాహనకు వారి సృజనాత్మకతను కలిపి ప్రదర్శించేలా అధ్యాపకులు వారిని ప్రోత్సహించాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని అభివర్ణించారు. విద్యాశాఖ అధికారులు విజ్ఞాన ప్రదర్శన ద్వారా జిల్లాలోని పాఠశాలల బోధన సామర్థ్యాన్ని అంచనా వేయాలన్నారు. ప్రదర్శన నిర్వహణకు కృషి చేసిన వారిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఎంపీ బివి.సత్యవతి మాట్లాడుతూ విద్య అంటే మూఢవిశ్వాసాలను నమ్మకుండా దృష్ట్యాంత మూలంగా గ్రహించగలగాలన్నారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏడి రవిబాబు, ఎలమంచిలి డిప్యూటీ డిఇఓ అప్పారావు ఎంఈఓ లు చిట్టిబాబు, కోటేశ్వరరావు,పాఠశాల హెచ్ఎం బ్రహ్మాజీ, జిల్లాలోని పాఠశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ రవి

డి.పట్టా భూములకు శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలో 20 ఏళ్లగా డి.పట్టా భూములు సాగు చేస్తున్న రైతులకు జిరాతి భూములతో సమానంగా జగనన్న శాశ్వత భూహక్కు పత్రం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు జడ్పిటిసి ఈర్ల అనురాధ, దేవరాపల్లి ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, నాయకులు రొంగలి నారాయణమ్మ, వైస్ ఎంపీపీ ఉరోకుల గంగాభవాని అప్పారావు, కర్రి నాయుడు, స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు భూమి పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని ఎర్రవరం గ్రామంలో మంగళవారం శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం పట్టాదారు పాసు పుస్తకాలను గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మి రాము చేతుల మీదుగా మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు కనకారావు, విఆర్వో జగన్, వైఎస్ సర్పంచ్ రవి ప్రసాద్, వైయస్సార్ నాయకులు గంగిరెడ్డి అప్పారావు మిల్టరీ అప్పారావు పాల్గొన్నారు .

బ్యాంకు ఖాతా నుంచి నగదు మాయం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

ఆన్లైన్ మోసలపై ఎంత అప్రమత్తంగా ఉన్నా సైబర్ నేరగాళ్లుబ్యాంకు ఖాతాల్లో ఉన్న నగదును సైతం లాగేస్తున్నారు. ఇటీవల మండలంలోని దిబ్బిడి గ్రామానికి చెందిన ఓ ఖాతాదారుని ఖాతా నుండి రూ.26,000 నగదు ఢిల్లీ కేంద్రంగా సైబర్ మోసగాళ్ల వేరొక ఖాతాకు బదిలీ చేసుకున్నారు. ఇది మర్చిపోక ముందే మంగళవారం కందిపూడి గ్రామానికి చెందిన పాడి రైతు లక్కరాజు ఈశ్వరరావుకు చెందిన రూ.3900 నగదు బ్యాంకు ఖాతా నుంచి మాయమైంది. ఈశ్వరరావుకు విశాఖ డెయిరీ నుండి పాల పేమెంట్ నగదు ఖాతాలో వేసిన వెంటనే సైబర్ మోసగాడు వేరే ఖాతాకు బదిలీ చేసుకున్నారు. దీంతో బాధితుడు ఈశ్వరరావు బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు సంస్కృతి విద్యార్థులు

ప్రజాశక్తి-పరవాడ : గత నెల రాజమహేంద్రవరంలో జరిగిన రైఫల్ షూటింగ్ పోటీలలో గెలుపొందిన స్థానిక సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు సుందర్రామిరెడ్డి, శ్రీరామసంజయ్, సురేంద్ర, సాయిరవి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 26 నుండి 31 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో భోపాల్‌లో జరుగు జాతీయ రైఫల్ షూటింగ్ పోటీలలో వీరు పాల్గొంటున్నట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధు బాబు మంగళవారం తెలిపారు. వీరికి అభినందనలు తెలుపుతూ మంగళవారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సభ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, కోచ్ రామ్మోహన్, పాఠశాల సీఈఓ కె.నిశంత్ అభినందించారు.

సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక కోడిగంటి గోవిందరావు భవనం వద్ద ఆ పార్టీ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై.ఎన్.భద్రం, రాజాన దొరబాబు, తాకాసి వెంకటేశ్వరరావు, కోరుబిల్లి శంకర్రావు, కోన లక్ష్మణ, నాయుడు. మల్లికార్జునరావు ఇతర నాయకులు పాల్గొన్నారు

కె.కోటపాడు : మండలంలోని కే కోటపాడు, పాతవలస, రామచంద్రపురం, మర్రివలస, దాలివలస గ్రామాల్లో సిపిఐ జెండాలను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు, గొర్లె దేముడుబాబు, రెడ్డి అప్పలనాయుడు, పొంతపల్లి రామారావు, సీముసురు సూర్యనారాయణ, దమ్ము ముత్యాలనాయుడు, చప్ప కోటి పాల్గొన్నారు.

మధురవాడ : సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మధురవాడలోని పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం జోన్ కార్యదర్శి వి.సత్యనారాయణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ స్టీల్‌ప్లాంట్ స్థాపనకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఘనత సిపిఐ ఉందన్నారు. మధురవాడ ఏరియాలో క్వారీని స్థాపించి కార్మికులకు అండగా సిపిఐ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కె.మేఘరావు, ఎం.బేగం, జి.వేలంగిణిరావు, పి.కాంతమ్మ, పి.అప్పలరాజు, ముఠా కార్మికులు సోములు, అప్పన్న, రాంబాబు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి-మునగపాక

పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా లేగ దూడల ప్రదర్శన స్థానిక రాహుల్ గాంధీ కళ్యాణమండపం ఆవరణలో మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక వెటర్నరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పశు వైద్యులు మాట్లాడుతూ సరైన పోషక విలువలు కలిగిన మేతని పెట్టడం వలన మేలు జాతి లేగ దూడల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. క్రమం తప్పకుండా నట్టల మందు టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల బారి నుంచి కాపాడుకొని పాలిచ్చే పాడి పశువులుగా తీర్చిదిద్దవచ్చని చెప్పారు. మేలు జాతి రకాల పశువులను పెంచడం వలన పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 80 మేలు జాతి లేగ దూడలను ప్రదర్శనలో ఉంచారు. అనంతరం రైతులకు ఉచితంగా పశువుల మందులు నట్టల మందులు, మినరల్ మిక్సర్ ప్యాకెట్లు, మల్టీ విటమిన్ ప్యాకెట్స్ మల్టీ విటమిన్ సిరప్పు, కాల్షియం అందజేయడం జరిగింది. సర్పంచ్ దిమ్మల అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రసాద రావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎన్ కరుణాకర్ రావు, డీఎల్‌డిఎ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి రామ్మోహన్ రావు, డార్టర్ సుమతి రాణి, డాక్టర్ పద్మజ, పశు సంవర్ధక శాఖ సిబ్బంది అప్పారావు, తేజ, నాగేశ్వరరావు, సహాయకులు నూకరాజు, సన్యాసి నాయుడు, గోపాలమిత్రలు చిన్నారావు, శివ, వెంకటాప్పారావు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలు

రికార్డులు తనిఖీ చేస్తున్న ఎఎస్‌పి

ప్రజాశక్తి-గొలుగొండ : నర్సీపట్నం ఎఎస్‌పి ఆదిరాజ్‌సింగ్ రాణా మంగళవారం గొలుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్ఐ నారాయణరావుకు సూచించారు.

జాతీయ పోటీలకు నక్కపల్లి హాకీ క్రీడాకారులు

జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ప్రజాశక్తి- నక్కపల్లి : జాతీయ స్థాయి హాకీ క్రీడా పోటీలకు : నక్కపల్లి క్రీడాకారులు ఎంపికైనట్లు ఎన్‌జి ఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఫౌండర్ సూరిబాబు తెలిపారు .చిత్తూరు జిల్లా, మదనపల్లిలో నవంబర్ 11 నుండి 13 తేదీ వరకు జరిగిన అండర్ - 14 హాకీ పోటీల్లో బాలికల విభాగంలో జె గాయత్రి దేవి, డి హర్షిణి, బాలుర విభాగంలో కె దుర్గా వెంకట సాయి, ఎస్ తేజ ప్రశాంత్ మంచి ప్రతిభ కనబరిచి .ఈనెల 28 నుండి జనవరి ఒకటి వరకు మధ్యప్రదేశ్ గ్వాలియర్ కెంపు స్టేడియంలో జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన క్రీడాకారులను క్లబ్ అధ్యక్షులు చిన్న అప్పారావు, ప్రధానోపాధ్యాయులు రాణి లలిత,పీడీలు లక్ష్మీకోచ్ రాంబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ,గాజుల రామచంద్ర రావు,కొల్నాటి నానాజీ,ఆకేటి రమణ,రమేష్ అభినందించారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో నాగజ్యోతి ప్రతిభ

పతకాన్ని స్వీకరిస్తున్న టీచర్ నాగజ్యోతి

ప్రజాశక్తి -కొత్తకోట : రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కొత్తకోట ఉపాధ్యాయిని కె.నాగజ్యోతి పలు పతకాలు కైవసం చేసుకుంది. ఇప్పటికే జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక పతకాలు సాధించిన నాగజ్యోతి, ఈనెల 24, 25వ తేదీలలో ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలంలో రామయ్యపట్నం చర్చి గ్రౌండ్‌లో జరిగిన 43వ ఎపి మాస్టర్స్ అథ్లెటిక్ కాంపిటీషన్స్‌లో 200 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం,100 మీటర్స్ రన్నింగ్‌లో వెండి పతకం, డిస్కస్ త్రో లో వెండి పతకం, 100 మీటర్స్ రిలే పరుగుపందెంలో కాంస్య పతకాలు ఇలా మొత్తం నాలుగు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి క్రీడల్లో మరోసారి సత్తా చాటింది. నాగజ్యోతిని పలువురు అభినందించారు.

పేకాట శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలం కృష్ణదేవిపేటలో రెండు చోట్ల పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించి ఏడుగురిపై రెండు కేసులు నమోదు చేసినట్లు కేడీపేట ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. వారి వద్ద రూ.2100 నగదు స్వాధీనం చేసుకొని, అరెస్ట్ చేసి, కోర్టుకు తరలించినట్లు తెలిపారు. అదే విధంగా కృష్ణదేవిపేట నుండి బెల్టు షాపుల్లో విక్రయించేందుకు మద్యం తీసుకువెళుతున్న నలుగురు వ్యక్తులను వేర్వేరు చోట్ల పట్టుకున్నామన్నారు. వారి వద్ద 30 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశామన్నారు.

ఇంజినీరింగ్ పనుల లెక్కల్లో తేడాలు

ఉపాధి సామాజిక తనిఖీల ప్రజావేదికలో వెల్లడి

ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజాశక్తి-గొలుగొండ : ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధి పనులకు నిధుల వినియోగానికిసంబంధించి లెక్కల్లో తేడాలున్నాయని, వాటిపై తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఎపిడి రోజారాణి తెలిపారు మండలంలోని వివిధ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హమీల పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి గజ్జలపు మణికుమారి ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు.మంగళవారం 2022-23 సంవత్సరానికి సంబంధించిన మండలంలో 27 పంచాయతీల్లో రూ.13.3 కోట్ల ఉపాధి పనులపై సామాజిక తనిఖీల ప్రజా వేదిక నిర్వహించగా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో రూ. 4లక్షల 35 వేల 200, ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో చేపట్టి అభివృద్ధి పనుకుల సంబంధించి రూ. లక్ష 18 వేల ఎనిమిది వందల నిధులకు సరైన లెక్కలు లేకపోవడంతో వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో జరిగిన ఉపాధి పనుల్లో సిబ్బంది చేసిన చిన్న చిన్న పొరపాట్లుగాను రూ.ఎనిమిది వేల అపరాధ రుసుమును విధించినట్లుగా ఆమె తెలిపారు. అలాగే కొన్ని పనుల్లో జరిగిన పొరపాట్లుగాను రూ.10800 రికవరీకి ఆదేశించారన్నారు. పప్పిశెట్టిపాలెంలో గ్రామీణ నీటిపారుదల శాఖ చేపట్టిన పనుల్లోనూ పని పూర్తికాకుండా చెల్లింపులు జరిగినట్లుగా అధికారులు గుర్తించారు. ఆరు పంచాయతీల్లో పిఆర్ అభివృద్ధి పనుల్లో కేటాయించిన సిమెంట్ బస్తాలు పక్కదారి పట్టినట్లుగా డిఆర్పిల పరిశీలనలో వెల్లడైంది. దీనికి సంబంధించి ఆయా శాఖలకు వివరాలు తెలపాలని నివేదికలు పంపిస్తున్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ ఇసి రాధిక, ఎస్ఆర్పి రామారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు నక్కపల్లి విద్యార్థులు

5.డిఇఒ నుంచి అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి -నక్కపల్లి: నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముగ్గురు 9వ తరగతి విద్యార్థులు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఇఒ నరేష్ తెలిపారు.హైస్కూల్‌కు చెందిన సైన్స్ ఉపాధ్యాయురాలు సుమ బిందు పర్యవేక్షణలో విద్యార్థులు జయవర్ధన్ ,జయదుర్గ, నానాజీలతో అరటి దవ్వను ఉపయోగించి భూసారాన్ని పెంచడంపై ప్రాజెక్టును రూపొందించారు. జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్ పోటీల్లో ఈ ప్రాజెక్టు ప్రథమ స్థానం దక్కించుకోవడంతో కడపలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల కు నక్కపల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. అనకాపల్లిలో జరిగే సైన్స్ ఫెయిర్ పోటీల్లో ఈ ప్రాజెక్టుకు ప్రథమ స్థానం దక్కడంతో విద్యార్థులకు డిఇఒ వెంకట లక్ష్మమ్మ ప్రశంసా పత్రం అందజేశారు. విద్యార్థులను, సైన్స్ ఉపాధ్యాయు రాలు సుమ బిందును అభినందించినట్లు ఎంఇఒ నరేష్ తెలిపారు .

ఇల్లపు హఠాన్మరణంతో విషాదఛాయలు

ఇల్లపు సన్యాసినాయుడు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం టి అర్జాపురం వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ ఇల్లపు సన్యాసి నాయుడు మృతి చెందారు. మంగళవారం ఉదయం ఆకస్మికంగా అనారోగ్యానికి గురైన ఆయనను చికిత్స కోసం నర్సీపట్నం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మండలంలో గాడ్ ఫాదర్‌గా పిలుచుకునే సీనియర్ నాయకుడు మృతితో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మతి పట్ల చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, రావికమతం, బుచ్చెయ్యపేట జెడ్పిటిసిలు తలారి రమణమ్మ అదిమూర్తి, దొండా రాంబాబు, ఎంపిపి పైల రాజు, వై శ్రీనివాసరావు, ముక్కా మహాలక్ష్మి నాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ్, కంచిపాటి జగ్గారావు, టిడిపి, జనసేన నాయకులు పలువురు సన్యాసి నాయుడు కుటుంబానికి సంతాపం తెలిపారు. భారీ జన సందోహం మధ్య వైసిపి జెండా కప్పి సన్యాసినాయుడుకు అంత్యక్రియలు నిర్వహించారు.

అసమానతలను విడనాడాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: అన్ని మతాల ప్రజలు అసమానతలను విడనాడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జై భారత్ సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద అసమానత దినోత్సవం నిర్వహించారు. అసమానతలను ప్రోత్సహించే ప్రతులను ధ్వంసం చేశారు.కార్యక్రమంలో జె వి ప్రసాద్, గుడాల రమణ ,దాసు,మట్ల గణేష్ దాసరి వెంకటరావు, వరలక్ష్మి, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి- చీడికాడ : మండలంలోని కోనాం పంచాయతీలో పనసగడ్డ గిరిజన గ్రామంలో వంతెన విజ్జమ్మ పూరిల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంట్లోని సుమారు టన్ను ధాన్యం, గృహోపకరణాలు సర్వం బూడిదైందని బాధితులు వాపోతున్నారు.అధికారులు నాయకులు స్పందించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విజ్జమ్మ వేడుకుంటోంది.

కాజ్‌వేపై రాకపోకలు పునరుద్ధరణ

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట వద్ద తాచేరు వంతెన గత వారం రోజుల క్రిందట కుంగిపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కూలిన వంతెన పక్కన కాజ్‌వే పనులు పూర్తి కావడంతో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్అండ్‌బి అధికారులు యుద్ధప్రాతిపదికన కాజ్‌వే పనులు చేపట్టడంతో రాకపోకల పునరుద్ధరణకు వీలైందని జెడ్‌పిటిసి దొండ రాంబాబు తెలిపారు.

విజయరామరాజుపేట డైవర్షన్ కాజ్‌వే మీదుగా బైక్‌లు, ఆటోలు రాకపోకలకు అవకాశం ఏర్పడిందన్నారు. ఆర్అండ్‌బి ఇఇ, ఇతర అధికారులకు, బుచ్చయ్యపేట పోలీసులకు జెడ్‌పిటిసి రాంబాబు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ విజయకుమార్. స్టేట్ డైరెక్టర్ చిత్రాడ జగదీశ్ , ఎంపిటిసి బాలకృష్ణ, సర్పంచ్‌లు రాయుడు, జి శ్రీనివాసరావు, కృష్ణ, కూర్మారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక

మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సమక్షంలో చేరికలు

ప్రజాశక్తి - చీడికాడ : మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం స్థానిక ఎంపిటిసి దారపు పెద్ది నాయుడు ప్రోత్సాహంతో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సమక్షంలో దిబ్బపాలెం గ్రామానికి పలువురు వైసిపి కార్యకర్తలు దారపు రాము, దారపు మండీలు, సేనాపతి నాగేష్, సేనపతి ఈశ్వరమ్మలకు చెందిన కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, దిబ్బపాలెం ఎంపీటీసీ దారపు పెద్దినాయుడు, ఎంపిటిసి పైల ముత్యాల నాయుడు, సర్పంచ్ సూరినాయుడు, గణపతి పాల్గొన్నారు.

గజవాహనంపై వెంకన్న తిరువీధి

ప్రజాశక్తి- నక్కపల్లి : ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గజ వాహనంపై స్వామి తిరువీధి సేవ నిర్వహించారు. అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, భాగవతం గోపాలచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, నండూరి వెంకట రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో నిత్య పూజ నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను గజవాహనం పైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించారు.

అనంతరం ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులు వీసం రామకృష్ణ, టి డి పి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ప్రముఖ కవయిత్రి గొట్టుముక్కల గాయత్రీ దేవి పాల్గొన్నారు. రాపత్తు అధ్యయన ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం పుణ్యకోటి వాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్యశిబిరం

ప్రజాశక్తి - రావికమతం : .మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ ఉచిత వైద్య శిబిరంలో 62 మంది రోగులకు వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు

.సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో సిబ్బంది పాల్గొని రోగులకు సేవలు అందించారు. కార్యక్రమంలో సిహెచ్.శేషు, పి. రాము, పి.నాయుడుబాబు పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంచాల మోతతో దద్దరిల్లిన సమ్మె శిబిరాలు

అంగన్వాడీ సమ్మెశిబిరంలో మాట్లాడుతున్న లోకనాథం

సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు మంగళవారం 15వ రోజుల ఖాళీ కంచాలను గరిటెలతో మోగిస్తూ వినూత్న నిరసన తెలిపారు. ఎక్కడికక్కడే అధికార పార్టీ నేతలను అడ్డగించి, నిలదీశారు. వినతిపత్రాలను అందజేశారు. అంగన్వాడీల మద్దతుకు సంఘీభావంగా ఆశాలు ప్రత్యక్ష కార్యాచరణకు దిగి ర్యాలీలు,ధర్నాలు చేపట్టి, వినతిపత్రాలను అందజేశారు.

(ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం)

ఆందోళనను ఉధృతం చేస్తున్న అంగన్వాడీలు

గొలుగొండ : అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం 15వ రోజున మండల కేంద్రంలో ఖాళీ కంచాలను గరిటెలతో మోగించి వినూత్న నిరసన చేపట్టారు అంగన్వాడీల సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు సిపిఐ నాయకులు మేకా సత్యనారాయణ, జి.రాధాకృష్ణ, మేకా భాస్కరరావు మద్దతు తెలిపారు.

నక్కపల్లి : మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె శిబిరంలో మంగళవారం ఖాళీకంచాలను గరిటెలతో మోగిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అంగన్వాడీల సమ్మెకు జనసేన నేతలు మద్దతు ప్రకటించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పేదపాటి అమ్మాజీకి అంగన్వాడీ వర్కర్స్ వినతిపత్రం అందజేశారు జనసేన నేతలు గెడ్డం బుజ్జి వెలగా సుధాకర్, నల్లల రత్నాజీ, కురందాసు అప్పలరాజు, కోసూరి నాని, తుమ్మల శ్యామ్,నరసింగ్, ఉమా మహేశ్వరరావు, గణేష్, నగేష్, గర్లంక దివాణం, సూరిబాబు, వాసు ,జమ్మి అప్పలరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, నాయకులు కవిత, లక్ష్మీ రాజ్యం, మంగలక్ష్మీ , రమణమ్మ, జయ, ఆర్వి కె లక్ష్మి పాల్గొన్నారు .

పాయకరావుపేట : అంగన్వాడీల సమ్మెలో భాగంగా పాయకరావుపేటలో ఖాళీ కంచాలు మోగిస్తూ ఆందోళన చేశారు. చిడతలు వేసి ప్రభుత్వ తీరుకు నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు బి.నాగేశ్వరరావు, నూకరత్నం, తులసి, జ్యోతి పాల్గొన్నారు

కోటవురట్ల : అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం ప్రధాన కూడలి నుంచి తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ నిరసన చేపట్టారు. తమ న్యాయమైన కోర్కెలు నెరవేరేవరకు దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు.

యస్ రాయవరం : మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో అంగన్వాడీ లబ్ధిదారులైన పిల్లలు, వారి తల్లులతో కలిసి అంగన్వాడీలు ధర్నా నిర్వమించారు.అనంతరం కూడలి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు కంచాలను గరిటెలతో మోగిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు .తహశీల్దార్ కార్యాలయంవద్ద ధర్నా చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీల యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్గారాణి, సుబ్బలక్ష్మి, సీతారత్నం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

మాడుగుల: అంగన్వాడీల సమ్మెలో భాగంగా మాడుగుల బస్స్టాండ్ ఆవరణలో ' ఇచ్చిన మాట తప్పుడు నెత్తిన టోపీ పెట్టాడు' నినాదంతో రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు, ప్రాజెక్టు ఎం జానకి, రామలక్ష్మి, రాజులమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : 15 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు మంగళవారం బుచ్చయ్యపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద తమ ఆకలి తీర్చండి అంటూ ఖాళీ కంచాలు, ఖాళీ బాక్సలతో శబ్దాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఆది, వరలక్ష్మి, ఎలిశెట్టి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో అంగన్వాడీల నిరసన

జివిఎంసి వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

చోడవరం : చోడవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు అటువైపు వెళుతున్న చోడవరం శాసనసభ్యులు ధర్మశ్రీని అడ్డగించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు కదిలేది లేదని పట్టుపట్టారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ధర్మశ్రీ తక్షణమే దీక్షను విరమించి విధుల్లోకి హాజరు కాకపోతే మిమ్మలను ప్రభుత్వం విధులు నుంచి తప్పిస్తుందని భయపెట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్వి నాయుడు పాల్గొన్నారు.

కసింకోట : కశింకోటలోని దీక్షా శిబిరంలో అంగన్వాడీలు ఖాళీ కంచాలు, గరిటెలతో మోగిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగ శేషు, నాయకులు తనూజ, కాసులమ్మ, ఉమ నారాయణమ్మ, కృష్ణవేణి, గంగ వేణి, రామలక్ష్మి, పార్వతి, ఆదిలక్ష్మి సీఐటీయూ మండల నాయకులు శ్రీనువాసు పాల్గొన్నారు.

రాంబిల్లి : స్థానిక ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద 15వ రోజు అంగన్వాడీలు ఆందోళనలో భాగంగా కంచాలు మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. జగనన్న మాగోడివినన్న అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందక రామకృష్ణ, నాయకులు వై రాము, యూనియన్ నాయకులు సుజాత, మంగ,నూక రత్నం , సావిత్రి, సంతోషి, రమణమ్మ పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండల కేంద్రంలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు మంగళవారం కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. వీరి ఆందోళనకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న, టిడిపి మండల అధ్యక్షులు చిటిమరెడ్డి సూర్యనారాయణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బిటి దొర, యూనియన్ నాయకులు జి వరలక్ష్మి, కోమలి, అమ్మాజీ, సన్యాసమ్మ పాల్గొన్నారు.

సబ్బవరం : మండల కేంద్రంలో రిలే దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు కంచాల మోగిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వివి.రమణమ్మ, ఎం. వరలక్ష్మి, పుష్ప, జగదీశ్వరి, వి.సుభాషిణి, ఎం.కనకమ్మ, జి.అరుణ కుమారి, ఎస్. రమణమ్మ, డి. భారతి, ఎ. రమణమ్మ, పి. సూరమ్మ, ఎన్. సత్యవేణి పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలం కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన 15వ రోజుకు చేరింది. వీరికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గాడి ప్రసాద్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేముడు, యూనియన్ నాయకులు భవాని, కళావతి, లక్ష్మీకాంతం, కుమారి పాల్గొన్నారు.

మునగపాక : మండల కేంద్రం మునగపాకలో అంగన్వాడీలు చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారం నాటికి 15 రోజులకు చేరుకుంది. తెలుగు మహిళా జిల్లా నాయకులు ఆడారి మంజు, కడియం అనురాధలు అంగన్వాడీల శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. సిఐటియు మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, అంగన్వాడీలు రామలక్ష్మి, జయలక్ష్మి, హేమలత, సరస్వతి, అంజలి, లక్ష్మీ, ఉమా పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో కంచాలను మోగిస్తూ అంగన్వాడీల మానవహారం

అచ్యుతాపురం : అంగన్వాడి కార్యకర్తలు న్యాయమైన సమస్యల పరిష్కరించాలని స్థానిక తహాశీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం కంచాల మోగిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి జయ, ఎన్ వరలక్ష్మి, పి నారాయణమ్మ, జి జయలక్ష్మి, పి శ్రీదేవి, కె హేమలత, సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సమ్మెలో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వందలాది మంది అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వై.తులసి, నాయకులు కె.నూకరత్నం, ఈశ్వరమ్మ, రాధారాణి, ఎఐటియుసి నాయకురాలు పి.శ్యామలాదేవి, అరుణ పాల్గొన్నారు. సిఐటియు నాయకులు జి.అప్పలరాజు మద్దతు తెలిపారు.

ఆనందపురం : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆనందపురం కూడలి బ్రిడ్జి కింద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు స్టీలు కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని విభిన్న రీతుల్లో నిరసనలు తెలియజేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవ్వ నర్సింగరావు, దల్లి రాంబాబు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి పద్మావతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెందుర్తి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో అంగన్వాడీ కార్యకర్తలు కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర ప్రధాన కార్యదర్శి పద్మ, అంగన్వాడీ, ఐద్వా నాయకులు బి.అనంతలక్ష్మి, బృందావతి, భవానీదేవి పాల్గొన్నారు.

సమస్యలపై మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి

మంత్రి అమర్నాథ్కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-గాజువాక, వేపగుంట : అంగన్వాడీల సమస్యలపై మంత్రి గుడివాడ అమర్నాథ్కు ఐసిడిఎస్ పెందుర్తి ప్రాజెక్టు యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. అంగన్వాడీ సమస్యలను మంత్రికి యూనియన్ నాయకులు కోలంకి బృందావతి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు కార్యకర్తలు దేవి, అనిత, తులసి, సిఐటియు నాయకులు మణి, ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రం ఇచ్చిన అనంతరం మింది గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినదించారు.

పరవాడ : పరవాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతున్న అంగన్వాడీలు ధర్నా శిబిరంలో కంచాలతో గరిటెలతో పెద్ద ఎత్తున మోగిస్తూ నిరసన తెలిపారు. అనంతరం ధర్నా శిబిరం నుండి ర్యాలీగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి హాజరైన పెందుర్తి శాసనసభ్యులు అన్నదిచిశీఅవగం రెడ్డి అదిప్ రాజ్ వద్దకు వెళ్లి లంకెలపాలెం పరవాడ రోడ్డుపై నిరసన తెలియజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, ఎం రమణి, కృష్ణవేణి, రామలక్ష్మి, శంకరమ్మ, రత్నమాల, కుమారి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఆశాల మద్దతు

పలుచోట్ల ధర్నాలు, ర్యాలీలు వినతులు అందజేత

అనకాపల్లి : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సూర్యకళ, రమణమ్మ పాల్గొన్నారు.

మునగపాక : అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆశాలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇన్చార్జ్ తహసిల్దార్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు ఈ.పార్వతి, కుమారి, పద్మ, లక్ష్మీ, రమణమ్మ పాల్గొన్నారు.

కశింకోట : అంగన్వాడీల ఆందోళనకు కసింకోటలో ఆశా వర్కర్లు యూనియన్ తమ మద్దతు తెలిపింది. వారి సమస్యలను పరిష్కారం చేయాలని తాసిల్దార్ సురేష్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.శాంతి, భార్గవి, కె.లక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

ప్లకార్డులు పట్టుకుని ర్యాలీచేస్తున్న ఆశాలు

రావికమతం.: అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా మండల కేంద్రంలో ఆశాలు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వజ్రపు సత్యవతి మాట్లాడుతూ అంగన్వాడీ ౨ టీచర్లు, ఆయాలు, న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు.